# గిరీశం మాష్టారు




Ram gopal varma అంటే
ఇష్టపడే వారికోసం
అతని బిహేవియర్
అనాలసిస్......

రవికిషోర్ మల్లాప్రగడ

## 1. RGV **ఒక స్వామీజీ**

RGV ఒక స్వామీజీ. RGVకి – స్వామీజీ కి తేడా ఏమిటంటే, స్వామీజీలకు హిపోక్రసీ ఉంటుంది. RGVకి హిపొక్రసీ లేదు. RGVని ANR ఈ క్రింది విధంగా పోస్టర్ వేయించుకోమన్నాడు. “నా మొదటి సినిమా (శివ) హిట్ ఇచ్చిన ప్రేక్షకులకు నా కృతజ్ఞతలు” మనమైతే ANR ని గౌరవిస్తున్నామనుకుంటూ ‘అలాగే’ అంటాం. పైగా ఏం పోయిందిలే అని మన ఆలోచనా విధానాన్ని సమర్ధించుకుంటాం (trying to rationalize the thinking process). హిపోక్రసీ లేదు కాబట్టే, చాన్స్ ఇచ్చిన (ఇప్పించిన) ANR మాటను గౌరవించలేదు. లోన ఒక ఆలోచన, పైన ఒక ఆలోచన లేనివాడు కాబట్టే – అంటే హిపోక్రసి లేనివాడు కాబట్టే – నా మొదటి సినిమా అని ప్రేక్షకులు హిట్ ఇవ్వలేదు. వాళ్ళకి నచ్చింది కాబట్టి హిట్ చేసారు అని నిజాయితీగా ఆలోచించాడు. దురదృష్టశావత్తు దీనినే మనం బుర్ర తిరుగుడుగా అభివర్ణిస్తాం. హిపోక్రసీ లేకపోతే అహం లేనట్లే! అందుకే RGV తనని అందరూ పేరు పెట్టి పిలవమని అంటాడు. సార్ అనద్దు అని అంటాడు. నమస్కారం పెట్టద్దు అని చెబుతాడు. అహం లేనివాడు జీవితంలో ఎంత ఎత్తు ఎదుగుతాడో మనకు తెలిసిందే! అహం మనల్ని ఎదగనీయకుండా ఆపేస్తుంది. ఏ మూడేళ్ళ చంటి బిడ్డను చూసినా అహం లేని వ్యక్తులు కనిపిస్తారు. RGV మాటలు వింటూ వుంటే మనకి కల్మషం లేని హృదయం కనపడుతుంది. అయితే ఎదిగిన వ్యక్తి అహం లేకుండా స్త్రీల తొడలను వర్ణిస్తుంటే, మనకి ఎక్కడో కాలుతుంది. అతని సహేతుకాన్ని మనం సహించలేం. ఈ వాక్యం చదువుతున్నప్పుడే మీకు చిర్రెత్తుకు రావాలే?

## 4. తనటోఫోబియా (Thanatophobia)

తనటొఫోబియా అంటే చావు అంటే భయం. ఇది చదివి RGV కి తనటొఫోబియా ఉందని, ప్రతిరోజు రాత్రి చావు గురించి ఆలోచిస్తాడని లేదా బయపడతాడని దయచేసి ఇలా ఆలోచించ వొద్దు. నా బాధ ఏమిటంటే RGV నిరంతరం సంఘ వ్యతిరేక గుణాలు, సంఘ వ్యతిరేక సమాధానాలు చెప్తూ మనకి ఏవగింపు కలిగిస్తాడు. దాని వలన మనం నిత్యం RGV కి ఏదో ఒక రోగం రావాలని ప్రార్థిస్తుంటాం. నాలాంటి వాడు తనటొఫోబియా అనగానే దాన్ని RGV కి అట్రిబ్యుట్ చేసి ఆనందించకూడదు. ఎవరైతే జీవితాన్ని ఎక్కువ ప్రేమిస్తారో వాళ్ళకి చావు, దానికి సంబందించిన విషయాలంటే బాగా యావగింపుగా ఉంటాయి. నేను రేపు చచ్చిపోతానని తెలిస్తే, ఏ అడవుల్లోకైనా పారిపోయి, ఎవరికి కనబడకుండా చస్తాను అని RGV అంటాడు. చంటి పిల్ల పాలకోసం ఆత్రుతగా బ్రెస్ట్‌ని సక్ చేసినట్లు తాను జీవితాన్ని అంతలా ఆస్వాదిస్తున్నాను అని అంటాడు. RGV మీరు నిజంగా అంతలా ఆశ్వాదిస్తున్నారా అంటే దానికి అవుననే సమాధానం చెబుతాడు. నిజానికి 24x7 ఓ మూడేళ్ళ పిల్లాడి లాగ, లేచిన దగ్గర నుండి excited గా జీవితాన్ని అనుభవించడం సాధ్యపడదు. ఒక వ్యక్తి తనకు సాధ్యపడుతుంది అని అంటున్నాడంటే, రోజులో ఏమి జరిగినా దాన్ని యథాతదంగా తీసుకొని, అదే ఎంజాయ్‌మెంట్ అని భావిస్తున్నాడన్నమాట. వోడ్కా, పకోడిలు, వెన్నెల్లో సేవిద్దామని arrange చేసుకుంటే, వర్షం వచ్చింది. అప్పుడు బాల్కనీలో కూర్చుని, వర్షాన్ని వోడ్కోతో ఆస్వాదిసాడన్న మాట RGV. చీకటికి వ్యతిరేకం వెలుతురు, పగలుకు వ్యతిరేకం రాత్రి. ఇలా జీవితాన్ని

## 8. గిరీశం మాష్టారు

గురజాడ రాసిన కన్యాశుల్కం లో (1892) గిరీశం ఒక ప్రాతపేరు. గిరీశం పాత్ర యొక్క క్యారక్టర్ ఎటువంటి దైనా చివరకు అతను ఒక విధవను వివాహమాడి ఆదర్శవంతమైన ముగింపు ఇస్తాడు. గిరీశం మంచి కోటేషన్స్ చెబుతూ ఉంటాడు. పొగతాగనివాడు దున్నపోతై పుట్టున్ అన్నది గిరీశం కొటేషనే! గిరీశం చెప్పిన ఇంకో కొటేషన్ "నాతో మాట్లాడడమే ఒక ఎడ్యూకేషన్". ఈ కొటేషన్ RGV కి సరిగ్గా సరిపోతుందని RGV ని గిరీశం మాష్టారని ఈ పుస్తకానికి పేరు పెట్టేను. మీరు చూడండి, RGV Interview ఏ ఐదు నిమిషాలు చూసినా, మనం ఏదో ఒకటి నేర్చుకుంటాం. మనం ఆచరించకపోవచ్చు. అది వేరే విషయం. కాని మనం చూడని లాజిక్‌ని RGV మనకి అందిస్తాడు.

ఓవరాల్‌గా RGV సినిమాలు హింస, ద్వేషం, పగ – ఈ బ్యాక్ డ్రాప్‌తో నడుస్తాయి. ఇటువంటి సినిమాలే RGV తీయడానికి కారణం – చిన్నప్పటి నుంచి లాజికల్‌గా ప్రశ్నించడం అలవాటు చేసుకున్నప్పుడు – సమాధానం రాదు. లాజిక్ బలవంతంగా ఎండ్ అయిపోతుంది. అప్పుడే వయలెన్స్ పుడుతుంది. సర్కార్ రాజ్‌లో Might is Right అనే డైలాగ్ అటువంటిదే. హైపవర్ ఏక్టివ్ అయిన పిల్లాడు RGV. అతని చిన్నప్పుడు పెరిగిన వాతావరణం, స్పోర్ట్స్ ఆడకపోవడం, ఇంట్లో (డబ్బు) కష్టాలు వీటి మీద మనకు పెద్ద ఇన్‌ఫర్‌మేషన్ లేదు. ఇంగ్లీషు టీచర్‌ని స్కూల్లో ఇష్టపడడంవలన బహుశ: ఇంగ్లీషు పికప్ చేసి ఉంటాడు. ఈ హైపర్ ఏక్టివ్ పిల్లలు ఎక్కువగా తమ ఆధిక్యత నిరూపించు కోవలనుకుంటారు. RGV –

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Gireesam+Mastaru**

* * *